**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ఆదివారం 11 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00


## అదనపు కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు..

**జమ్మికుంట, ఆగస్టు 10( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన పానుగంటి అలియాస్ రాచపల్లి హేమలత అను ఆమె తన భర్త శ్రీరాములు తోపాటు అత్త కృష్ణమ్మ కుటుంబసభ్యులు,వెంకటయ్య పరమేశ్వర్ ఆడపడుచు అలివేలు అను వారు పై కోర్టు నుండి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన హేమలత నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన పానుగంటి శ్రీరాములు అనే వ్యక్తితో 2017 లో వివాహం కాగా గత కొద్ది రోజులుగా అదనపు కట్నం కావాలని అత్తింటి వారు వేధిస్తున్నారని బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

### భారత్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న బంగ్లా దేశీయులు

## చొరబాట్లు జరగకుండా ఉండేందుకు భద్రత కట్టుదిట్టం




**మన వార్త** బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింసతో భారత్‌లోకి అక్రమ చొరబాట్లు పెరిగే ఛాన్స్ ఉంది. భారత్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న బంగ్లా దేశీయులను బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అడ్డుకుంటోంది.బంగ్లా–భారత్ సరిహద్దుల్లో రాకపోకలను ఇండియన్ ఆర్మీ నిలిపివేసింది. బోర్డర్‌లో ఆర్మీ యూనిట్లను భారత ప్రభుత్వం మరింత అలర్ట్ చేసింది. బీఎస్ఎఫ్ సిబ్బంది సెలవులను రద్దు చేసింది. బోర్డర్‌కు వెళ్లాలని కమాండర్లకు ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. సరిహద్దుల్లో అదనపు బలగాలతో పహారా కాస్తుంది. చొరబాట్లు జరగకుండా ఉండేందుకు భద్రత కట్టుదిట్టం చేసింది. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులు, మైనారిటీలే లక్ష్యంగా దాడులు పెరుగుతున్నాయి మీరంతా షేక్ హసీనా అవామీ లీగ్ పార్టీ మద్దతుదారులంటూ ఎటాక్స్ మొదలు పెట్టారు. మైనారిటీలపై దాడులు చెయ్యొద్దని స్టూడెంట్ లీడర్స్ విజ్ఞప్తి చేస్తున్నా హింస ఆగడం లేదు. ఢాకా, చటోగ్రామ్, రౌజన్, జషోర్‌లో హిందువులు, మైనారిటీలే టార్గెట్‌గా దాడులు కొనసాగుతున్నాయి. ఇళ్లు, ఆలయాల నుంచి హిందువులను అల్లరిమూకలు బలవంతంగా తరిమేస్తున్నారు. విగ్రహాలను ధ్వంసంచేసి 20 ఆలయాలకు మతోన్మాదులు నిప్పుపెట్టారు. కర్రలు, ఆయుధాలతో హిందువుల ఇళ్లల్లోకి చొరబడి దాడులు చేన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్న మంత్రి పొన్నం...




**మన వార్త** దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని చెప్పారు మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డి. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పొన్నం.. ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్న వారికి రుణమాఫీ జరిగిందన్నారు. వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు పొన్నం. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్నా అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని సూచించారు పొన్నం. మీకు కావాల్సిన పథకాలపై దరఖాస్తు చేసుకున్న నుంచి బ్యాంక్ లోన్ల వరకు అన్ని ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలన్నారు.

## ఆదివాసీ గిరిజనుల కలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ దే



**మన వార్త** ఆదివాసీ గిరిజనుల కలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు.గిరిజన బిడ్డల దశాబ్దాల డిమాండ్లను నెరవేర్చారని తెలిపారు. 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'విధ్వంసపు దారుల నుంచి వికసిత తోవలు. మోడువారిన బతుకుల్లో మోదుగు పూల పరిమళాలు' అ ని ఆదివాసీ గిరిజనుల కోసం కే సీఆర్ సర్కార్ చేసిన ప్రయత్నాలను అభివర్ణించారు. 'మావ నాటే మావ రాజ్%ౌ% మా తం డాలో మా రాజ్యం' అనే ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ 3146 గూడేలను, తండాలను పంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజనుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు 10 శాతం రిజర్వేషన్లను అ మలు చేస్తూ దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని, 'జల్..జంగల్.. జమీన్' నిజం చేసిన ఘనత కేసీఆర్‌దేనని ఉదహరించారు.

## వయనాడ్ లో ఏరియల్ సర్వేలో పాల్గొన్న ప్రధాని మోదీ...



**మన వార్త** గతకొన్నిరోజుల క్రితం వయనాడ్ సమీపంలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ శనివారం బాధిత ప్రాంతాలను ఏరియల్ సర్వే చేపట్టారు.శనివారం ఆయన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరరు విజయన్‌తో కలిసి కొండచరియలు విరిగిపడిన ఇరువజింజి పూజ (నది)ని ఏరియల్ వ్యూ ద్వారా చూశారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాలైన పుంఛిరిమట్టం, ముండక్కై, చూరల్‌మల ప్రాంతాలను కూడా ఆయన పరిశీలించారు.కాగా, ఈరోజు మోడీ వయనాడ్‌లో విపత్తు ప్రభావిత ప్రాంతాలను సందర్శించనున్నారు. రెస్క్యూ ఆపరేషన్ బృందాల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకునే అవకాశం ఉంది. సహాయక శిబిరాలను సందర్శించి, బాధితులతో సంభాషించనున్నారు. అనంతరం అధికారులతో జరిగే సమీక్షా సమావేశంలో మోడీ పాల్గొననున్నారు.

## వయనాడ్ కు భారీ సాయం అందించిన సినిమా సెలబ్రిటీలు




**మన వార్త** ఇటీవల కేరళ వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడి అనేకమంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. కేరళలో వర్షాలు, వరదలు కారణంగా వయనాడ్ లో భారీ ప్రకృతి విపత్తు ఏర్పడింది.అక్కడి ప్రజలకు ఈ విపత్తు ఎంతో విషాదాన్ని మిగిల్చింది. ఇప్పటికే 300 మందికి పైగా ఈ ఘటనలో చనిపోగా అనేకమంది నిరాశ్రయులు అయ్యారు. దీంతో వయనాడ్ బాధితులకు దేశ వ్యాప్తంగా విరాళాలు వస్తున్నాయి.అనేకమంది సినిమా సెలబ్రిటీలు కూడా ఇప్పటికే కేరళ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళాలు అందచేశారు. మన టాలీవుడ్ నుంచి కూడా ప్రభాస్ రెండు కోట్లు, చిరంజీవి, చరణ్ కోటి రూపాయలు, అల్లు అర్జున్ 25 లక్షలు, రష్మిక 10 లక్షలు, నిర్మాత నాగవంశీ 5 లక్షలు.. ఇలా పలువురు సెలబ్రిటీలు విరాళాలు ఇచ్చారు. తమిళ, మలయాళ సినీ పరిశ్రమ నుంచి కూడా అనేకమంది ప్రముఖులు విరాళాలు అందచేశారు.అయితే తాజాగా అలనాటి సౌత్ హీరోయిన్స్ అంతా కలిసి డబ్బులు పోగేసి కోటి రూపాయలను కేరళ సీఎం పినరయి విజయన్ కు అందచేశారు. మీనా, కుష్బూ, సుహాసిని, మరికొంతమంది డైరెక్ట్ గా వెళ్లి కేరళ సీఎంకు కోటి రూపాయల చెక్కు అందచేశారు. ఈ ఫోటోలని షేర్ చేస్తూ సీనియర్ నటి మీనా తన సోషల్ మీడియాలో.. చెన్నై నుంచి మేము కొంతమంది మా ఫ్యామిలీలు, ఫ్రెండ్స్ తరపున వయనాడ్ బాధితుల కోసం కోటి రూపాయల డబ్బులు పోగేసాం. కేరళ సీఎం పినరయి విజయన్ గారిని కలిసి కోటి రూపాయల చెక్కుని అందించాము. ఇందుకు సహకరించిన సుహాసిని, శ్రీప్రియ, కుష్బూ, మీనా, కళ్యాణి ప్రియదర్శన్, లిస్సి లక్ష్మి, శోభన.. వీరి ఫ్యామిలీలకు అభినందనలు. వయనాడ్ కోసం మేము ప్రార్థిస్తున్నాము అని పోస్ట్ చేసింది. దీంతో సీనియర్ నటీనటులు చేసిన ఈ పనికి వారిని అందరూ అభినందిస్తున్నారు.

## బతుకమ్మ పండగ సందర్భంగా మహిళలకు నగదు...?




**మన వార్త** బతుకమ్మ పండగ సందర్భంగా రాష్ట్రంలో చీరల పంపిణీకి స్వస్తి పలకాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. చీరల్లో నాణ్యత లేదని చాలామంది మహిళలు విమర్శిస్తున్న నేపథ్యంలో వా స్థానంలో నగదు లేదా ఇతర గిఫ్ట్ పంపిణీ చేయాల భావిస్తున్నట్లు సమాచారం.త్వరలో నిర్వహించనున్న సమీక్షలో సీఎం రేవంత్ దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ పథకానికి ఎవరు అర్హులు అనే దానిపైనా చర్చించనున్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు...

### కేబినెట్ సబ్ కమిటీ భేటీలో కీలక అంశాలపై చర్చ...





**మన వార్త** కొత్త రేషన్,హెల్త్ కార్డుల జారీ కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ఇవాళ సెక్రటేరియట్?లో జరిగింది. సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రేషన్ కార్డు, హెల్త్ కార్డులకు అర్హతలు, విధివిధానాలపై చర్చిస్తున్నారు. వార్షికాదాయ పరిమితమైనే ప్రధానంగా చర్చ జరిగింది.రాష్ట్రంలో చాలా కాలంగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో లక్షలాది మంది వీటి కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు కార్డుల జారీ కోసం ఇటీవలే ఉత్తమ్ కుమార్ చైర్మన్?గా ముగ్గురు సభ్యుల సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ తొలి సమావేశం కాసేపటి క్రితం ముగిసింది. కొత్త కార్డుల జారీకి దరఖాస్తులు ఎప్పటి నుంచి స్వీకరించేంది.. జారీ ప్రక్రియపై త్వరలో విధివిధానాలను జారీ చేయనున్నారని తెలుస్తోంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఎక్కిళ్లు వచ్చినప్పుడు


### త్వరగా ఉపశమనం కోసం..?



**మన వార్త** ఎక్కిళ్లు సాధారణంగా హానిచేయనివి. అవి కేవలం తాత్కాలికమైనవి అయినప్పటికీ, అవి చాలా ఇబ్బందికరంగా ఉంటాయి. మనకు ఎప్పుడైన ఎక్కిళ్లు వచ్చినప్పుడు వాటిని ఎదుర్కోవటానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం. ఎక్కిళ్లుకు అత్యంత సాధారణ కారణాలలో ఒకటి ఒత్తిడి లేదా ఆందోళన. మీకు ఎక్కిళు వస్తున్నట్లు అనిపించినప్పుడు ప్రశాంతగా విశ్రాంతి తీసుకోవడానికి కొంత సమయం తీసుకోండి. కాస్త లోతైన శ్వాస వ్యాయామాలను చేయడం లేదా మీ నరాలను శాంతపరచడానికి, ఎక్కిళ్లను తగ్గించడానికి కొన్ని సడలింపు పద్ధతులను ప్రయత్నించండి. ఒక గ్లాసు నీరు తాగడం వల్ల డయాఫ్రాగమ్ సడలించడానికి, ఎక్కిళ్ళను తగ్గించడానికి సహాయపడుతుంది. నీటిని నెమ్మదిగా, స్థిరంగా త్రాగడానికి ప్రయత్నించండి. ఎందుకంటే దానిని త్వరగా తాగడం వల్ల ఎక్కిళ్లు మరింత తీవ్రమవుతాయి. మీరు ఒక గ్లాసు చల్లటి నీరు నెమ్మదిగా తాగడం వల్ల ఉపశమనం పొందవచ్చు.. వినడానికి నమ్మకంగా ఉన్న లేకున్నా ఒక చెంచా చక్కెరను తీసుకోవడం అనేది ఎక్కిళ్ళకు ఒక ప్రసిద్ధ ఇంటి నివారణ. చక్కెర తీపి నోటి, గొంతులోని నరాల చివరలను అతిగా ప్రేరేపించడానికి సహాయపడుతుంది. ఇది ఎక్కిళ్లను ఆపడానికి సహాయపడవచ్చు. కాబట్టి ఇంకొకసారి మీరు ఎక్కిళ్లతో బాధపడుతున్నప్పుడు చక్కెర తిననడం వల్ల ఉపశమనాన్ని పొందండి. మీ డయాఫ్రాగమ్ ప్రాంతానికి సున్నితమైన ఒత్తిడిని వర్తింపజేయడం కూడా ఎక్కిళు ను ఆపడానికి సహాయపడుతుంది. మీరు ముందుకు వంగి, మీ చేతులతో మీ ఛాతీ లేదా పొత్తికడుపుపై సున్నితంగా నొక్కడానికి ప్రయత్నించండి. ఇది డయాఫ్రాగమ్ను సడలించడానికి, ఎక్కిళ్ళకు కారణమయ్యే తిమ్మిరికి అంతరాయం కలిగించడానికి సహాయపడుతుంది.

# రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన

## రైతు రుణమాఫీ పథకం చారిత్రాత్మకం



**గజ్వేల్ ఆగస్టు 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజలు సంతోషపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మీడియా సమావేశంలో ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఆ రైతుకు భరోసా అని రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకాని విధంగా రైతు రుణమాఫీ పథకం చారిత్రాత్మకంగా నిలుస్తుందని రైతు రుణమాఫీ పథకం అమలు జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 గ్యాస్ సిలిండర పథకాలు అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించడానికి ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, ఆగస్టు 10 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):**
జహీరాబాద్ మండల పరిది గ్రామాల 13 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాణిక్ రావు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు 3 లక్షల 4వేల 5 వందల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల స్థాయి అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, కార్యదర్శి మోహన్ రెడ్డి, పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వహీద్ ఆలీ, బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు విజయ్ రాథోడ్, మాజీ ఆత్మ చైర్మన్ లు విజయ్ కుమార్, పెంటారెడ్డి, పిఎసిఎస్ మచ్చెందర్, నాయకులు చిన్న పటేల్, అబ్రహం, పర్వేజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన..



**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాముల ఆధ్వర్యంలో**
**వేములవాడ, ఆగస్టు 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ చెక్కపల్లి బస్టాండ్ అమరవీరుల స్థూపం వద్ద కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక 44 చట్టాల పైన నిరసనగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాముల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోరేపు క్రాంతి, సంకు దేవయ్య, ఎర్రోళ్ల పర్శరాములు, దేవన్న,పోశయ్య, నరసింహులు, తదితరులు ఉన్నారు.

## దేవాలయ నిర్మాణానికి లక్ష విరాళం అందజేసిన విశ్వనాథ్ యాదవ్



**జహీరాబాద్, ఆగస్టు 10 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ మండలం అనేగుంట గ్రామ పంచాయతీ పరిధిలోగల వంటల గడ్డ తండాలో హనుమాన్ దేవాలయ నిర్మాణం చేపట్టారు. తాండ ప్రజలు దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని కోరగా, స్పందించిన తట్టు విశ్వనాథ్ యాదవ్ తన సహోదరుడైన బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల స్థాయి అధ్యక్షులు తట్టు నారాయణ తో కలిసి ఒక లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. గతంలో ఆనెగుంట గ్రామంలో హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి గ్రామస్తుల కోరిక మేరకు తన వంతుగా లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు తట్టు విశ్వనాథ్ యాదవ్ తెలిపారు. సామాజిక సేవా దృక్పథం కలిగిన విశ్వనాథ్ యాదవ్ గతంలో ఒక విద్యార్థికి పదవ తరగతిలో అత్యధిక మార్కులు 10/10 సాధించిన వడ్ల శ్రీకాంత్ తండ్రి కీశే వడ్ల రాజు కు ఇంటర్మీడియట్ చదవడానికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వంటల గడ్డ తాండ వాసులు మోతీరాం, సురేష్, రాంశెట్టి, రాజు, మెంబర్ శెట్టి గ్రామస్తులు గొల్ల జగన్నాథం, బర్దిపురం మహేష్, గంటా శ్రీనివాస్, మెటల్ కుంట అశోక్,ప్రభు టీచర్, డీలర్ నారాయణ, తట్టు సుభాష్, మల్లేశం, రాజు, స్వామిదాస్, ప్రభాకర్, అశోక్, తదితరులు ఉన్నారు.

# కొత్త రైల్వేలైన్ తేలేని దద్దమ్మ కేంద్ర మంత్రి బండి సంజయ్..



**కరీంనగర్ ఆగస్టు09 ( మన వార్త ప్రతినిధి )**
కేంద్ర మంత్రివర్గం శుక్రవారం 8 కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదముద్ర వేసిందని, ఇందులో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఒక కొత్త రైల్వే లైన్ మార్గం కూడా సాధించలేకపోవడం కేంద్ర మంత్రి బండి సంజయ్ అసమర్థతే కారణమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. కరీంనగర్ కు సంబంధించి కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి ఒక ప్రతిపాదనైనా చేశారా.. మంజూరు కోసం కేంద్ర మంత్రులను కలిశారా.. ఏమైనా ప్రయత్నం చేశారా.. బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఒక్క ప్రాజెక్టు మంజూరు చేయించని దద్దమ్మ బండి సంజయ్ అని మండిపడ్డారు. బండి సంజయ్ మీకు దమ్ముంటే కేంద్ర మంత్రివర్గంలో కరీంనగర్ కు ఒక పెద్ద ప్రాజెక్టు మంజూరు చేయించేలా ఆమోదముద్ర వేయించాలని డిమాండ్ చేశారు. మొదటి సారి ఐదేళ్ల పదవీ కాలంలో ఒక పెద్ద ప్రాజెక్టు కూడా సాధించ లేకపోయారని పేర్కొన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మొత్తం 24,657 కోట్ల అంచనా వ్యయంతో ఎనిమిది కొత్త మార్గాలకు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. కరీంనగర్ పై మీకు ప్రేమ ఉంటే ఒక్క ప్రతిపాదన అయినా చేసి మంజూరు చేయించే వారని ధ్వజమెత్తారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**-స్వచ్ఛత పరిశుభ్రత పాటించాలి**
**-విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**వేములవాడ, ఆగస్టు 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
విద్యార్థులకు నిత్యం నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ను ప్రభుత్వ విప్, కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యాలయం లో వసతులు, పాఠ్యాంశాల బోధన పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాలకు వినియోగించే కూరగాయలు, వస్తువులను, సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యాలయం లో స్వచ్ఛత.. పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

# వేములవాడ నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..



**-శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నియోజకవర్గంలోని చెరువులు నింపుతాం.**
**-రుద్రవరం గ్రామానికి 33/11 సబ్ స్టేషన్ మంజూరు.**
**-లెవెల్ వంతెనల స్థానంలో హై లెవెల్ వంతెనలు నిర్మిస్తాం.**
**-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**
**వేములవాడ, ఆగస్టు 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ తెలిపారు. చందుర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లేందుకు రూ. 25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి శనివారం భూమి పూజ చేశారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల దాకా సీసీ రోడ్డు నిర్మించనున్నారు.



ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రూ. 325 కోట్లతో పనులు చేపట్టి నియోజకవర్గంలోని చెరువుల నింపుతామని వెల్లడించారు. సాగు నీటి ఇబ్బందులు దూరం చేస్తామని ప్రకటించారు. రుద్రవరం గ్రామంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి 33/11 కెవి సబ్ స్టేషన్ మంజూరు అయిందని తెలిపారు. రుద్రంగిలో రూ. కోటి నలభై లక్షల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణానికి ఇటీవల భూమి పూజ చేశామని, చంద్రుర్తిలో నిర్మిస్తున్న ఆసుపత్రిని త్వరలో సందర్శిస్తామని పేర్కొన్నారు. లెవెల్ వంతెనలు ఉన్న చోట హై లెవెల్ వంతెనలు నిర్మిస్తామని తెలిపారు. గ్రామాలకు అవసరమైన రోడ్లు వేయిస్తామని వివరించారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయని విప్ వెల్లడించారు. పోస్ట్ మార్టం సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేయిస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడ పంచాయతీ రాజ్ ఈఈ భూమేశ్వర్, ఎంపీడీఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న గోశాలలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ..



**-గోశాలలో కోడెలకు సకల వసతులు...**
**-అధునాతన పద్ధతుల్లో షెడ్ల నిర్మాణం...**
**-జీవాలకు మేలైన దాణా, పచ్చగడ్డి...**
**వేములవాడ, ఆగస్టు 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ గోశాలల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ,గోశాలలో సకల వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి చెందిన తిప్పాపూర్ లోని గోశాలలో ఆలయ నిధులు రూ. 61 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి, ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శనివారం ,భూమి పూజ చేశారు. అనంతరం అదే ఆవరణలో రూ. 66 లక్షలతో నిర్మించిన మూడు షెడ్లను ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా వేములవాడ జాతర గ్రౌండ్ వద్ద ఉన్న ఆలయ గోశాలలో రూ. 50 లక్షల అంచనాలతో రెండు షెడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.వన మహోత్సవంలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి చెరువు ప్రాంగణంలో కదంబ మొక్కలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఆలయ ఈఓ కలిసి నాటారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. వేములవాడ రాజన్న ఆలయంలో ఆ స్వామి వారికి కోడే మొక్కు చెల్లించడం అత్యంత ప్రీతి పాత్రమైనదని వివరించారు. చాలామంది భక్తులు స్వామివారిని దర్శించుకుని కోరిన కోరికలను తీర్చు తండ్రి అని ఎంతో ఇష్టంగా స్వామి వారికి కోడే మొక్కులను చెల్లించుకుంటారని, గోవులకు కోసం అధునాతన పద్ధతులలో మరిన్ని నూతన షెడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. సీఎం, దేవాదాయ శాఖ మంత్రి సూచనలతో కలెక్టర్ తో కమిటీ వేసి భక్తులు చెల్లించిన కోడలను పేద రైతులకు అందించామని గుర్తు చేశారు. కోడెలకు అధునాతన వైద్యం అందిస్తూ, నాణ్యమైన దాణా, పచ్చి గడ్డి అందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా ఆలయ సువిశాల ప్రాంగణంలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. దేవాలయానికి అనుబంధమైన చెట్లను ఎంపిక చేసుకొని వాటిని నాటడం జరుగుతుందని వివరించారు. రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని, దానికి నిదర్శనమే మొన్నటి బడ్జెట్లో 50 కోట్ల నిధులను కేటాయించామని తెలిపారు త్వరలో శృంగేరి పీఠానికి వెళ్లి వారి అనుమతితో ఆలయ విస్తరణ చేపడతామని పేర్కొన్నారు.కార్యక్రమాలో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,వేములవాడ అర్బన్ తహసీల్దార్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ పుంజాల శివ శంకర్ ఆశయాలు కొనసాగిస్తాం




**కమలాపూర్ ఆగస్ట్ 10(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** బీసీ రిజర్వేషన్ ల కోసం పోరాడిన వ్యక్తి జస్టిస్ పుంజాల శివ శంకర్ అని కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ అన్నారు.కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో స్థానిక కమలాపూర్ బస్టాండ్ ఆవరణలో జస్టిస్ పుంజాల శివశంకర్ 95 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ మాట్లాడుతూ పుంజాల శివ శంకర్ అతి పేదరికంలో జన్మించి బీసి రిజర్వేషన్ ల కోసం పోరాటాలు చేసిన వ్యక్తిగా చిర కాలం నిలిచిపోయారని అన్నారు. అలాగే వివిధ శాఖలలో ఆయన కేంద్ర మంత్రి గా పని చేశారని మరియు గవర్నర్ గా, సుప్రీం కోర్ట్ న్యాయమూర్తిగా పని చేశారని బీసీ ల హక్కుల కోసం, బీసీ రిజర్వేషన్ ల కోసం తమ గళాన్ని వినిపించిన వ్యక్తి అని ఆయన ఆశయాల సాధన కోసం పని చేస్తామని ఆయన అన్నారు.అనంతరం పుంజాల శివ శంకర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక కమలాపూర్ ప్రభుత్వ అస్పత్రి లో పెషేంట్ల కు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తడక శ్రీకాంత్, మాట్ల రమేష్,డా.మౌటం కుమారస్వామీ, పుల్లూరి శ్రీనివాస్ రావు,కెత్తే రవి, బొల్లం రాజిరెడ్డి, దూడ శ్రీకాంత్ గొట్టె రవి కొండపాక మణేష్ రెక్కల నారాయణ రెడ్డి, గంధసిరి అనీల్, వెంగళ విజయ్, పుల్ల శోభన్, మౌటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**వేములవాడ ఆగస్టు 10 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** విద్యార్థులకు నిత్యం నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలహాను ప్రభుత్వ విప్, కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యాలయం లో వసతులు, పాఠ్యాంశాల బోధన పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాలకు వినియోగించే కూరగాయలు, వస్తువులను, సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. బియ్యం నాణ్యతను తనిఖీహా చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యాలయం లో స్వచ్ఛత.. పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ. కార్యక్రమంలో అసిస్టెంట్ కేర్ టేకర్ సాగరం సమత, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## 'సీడ్స్'ఛైర్మన్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హన్మకొండ ఆగస్టు 10 ( మనవార్త ప్రతి నిధి కోడెపాక శ్రీకాంత్ ):** తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డిని శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హన్మకొండలోని సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆహ్వానించారు.ఈ సందర్బంగా అన్వేష్ రెడ్డికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,కాంగ్రెస్ నాయకులు సింగిలాల్,విసం సురేందర్ రెడ్డి,కనపర్తి కిరణ్,కొండమిడి సంతోష్ బండారి సుమన్, శివ, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## భారత జనతా పార్టీ ఆధ్వరంలో మహనీయుల విగ్రహాల శుభ్రత



**ఇల్లందకుంట ఆగస్టు 10 ( మన వార్త ప్రతినిధి )** ఇల్లందకుంట మండల శాఖ లోని భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున రాచపల్లి గ్రామంలోని గాంధీ మహాత్ముని విగ్రహాన్ని శుద్ధిచేసి అనంతరం పూలమాలతో అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం రావడానికి ఎంతోమంది మహనీయులు ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. అనేకమంది మహనీయుల పోరాటం ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని, ఈరోజు మనమందరం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే దానికి ఆ మహనీయుల కృషి ఫలితమే కారణమని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, వారి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని తిరుపతిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,బింగి కరుణాకర్,మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు,మద్దూరి మల్లేశం,బెల్లం హరీష్, రాజుకుమార్, రాజ అంకుశావళి,కతంగూరి నరేందర్ రెడ్డి,మహేందర్, అరవింద్, సదానందం,శ్రీకాంత్,చంద్రయ్య, దీలిప్, దేవరాజు,రాకేష్, రమేశ్,శ్రీనివాస్, రాజు, శ్రీధర్,రమేశ్,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు చింతలపూడి నాగేశ్వరరావు భౌతిక గాయానికి

## నివాళులర్పించిన రాష్ట్ర నాయకులు కాసాని



**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 10 మనవార్త ప్రతినిధి)** సుజాతనగర్ గ్రామం వాసి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ చింతలపూడి నాగేశ్వరరావు గారు ఈరోజు అనారోగ్యంతో మరణించారు వారి భౌతికకాయానికి సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కాసాని ఐలయ్య గారు పార్టీ జెండా కప్పి ఘనమైన నివాళులి అర్పించారు. చింతలపూడి నాగేశ్వరావు గారు సుజాతనగర్ ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సుజాతనగర్ ఏ కాలనీ బి కాలనీ సుందరయ్య నగర్ గ్రామం నిర్మాణంలో కామ్రేడ్ కాసాని ఐలయ్య గారితో పాటు ఈ ప్రాంతంలో పార్టీని విస్తరించడంలో కీలకపాత్ర పోషించారు నాగేశ్వరావు గారు మరణం ఈ ప్రాంత ఉద్యమానికి ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్నోత్ ధర్మ. అన్నవరపు సత్యనారాయణ. యలమంచిలి వంశీ. కొండబోయిన వెంకటేశ్వర్లు.వీర్ల రమేష్. మండల కమిటీ సభ్యులు కాత్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ వీర్ల సత్యం.జోదిరాం.చింతలపూడి కృష్ణ.చింతలపూడి సాయి.చింతలపూడి శ్రీనివాసరావు. కంచర్ల కామేశ్వరావు.కోలహలం శ్రీధర్ రాజు.కిషన్.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# హిజాబ్ నిషేధం ఉత్తర్వులపై సుప్రీం స్టే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 10 (మన వార్త ప్రతినిధి )**న్యూఢిల్లీ : కాలేజీ క్యాంపస్‌లో హిజాబ్, బుర్కా, నిఖాబ్ ధరించకూడదంటూ చెంబూరు కళాశాల జారీ చేసిన సర్క్యులర్‌పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం స్టే విధించింది. ముంబయిలోని ఎన్‌జి ఆచార్య, డికె మరాఠే కాలేజీకి చెందిన ముస్లిం విద్యార్థినులు దాఖలు చేసిన పటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కళాశాల విధించిన షరతులపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా, సంజరుకుమార్ ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కాలేజీ యాజమాన్యం వాదనలపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల పేర్లు మతాన్ని బహిర్గతం చేయడం లేదా? నెంబర్స్ ద్వారా వారిని గుర్తించమని అడుగుతారా? అంటూ జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. కాలేజీ తరపు సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ ఇది ప్రైవేట్ సంస్థ అని చెప్పగా.. కాలేజీ ఎప్పటి నుంచి పని చేస్తుందని జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. 2008 నుంచి కళాశాల ఉనికిలో ఉందని చెప్పగా.. ఇన్నాళ్లు మీరు ఎందుకు సూచనలు చేయలేదు? మతాన్ని అకస్మాత్తుగా గుర్తించారా? ఏళ్ల తర్వాత ఇలాంటి సూచనలు చేయడం దురదృష్టకరమని.. తిలకం ధరించిన వారిని సైతం అనుమతించబోమని చెబుతారా? అంటూ జస్టిస్ ఖన్నా న్యాయవాదిని ప్రశ్నించారు.కాగా, 441 మంది ముస్లిం విద్యార్థులు కళాశాలకు సంతోషంగా హాజరవుతున్నారని.. కొందరు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. అయితే నచ్చిన దుస్తులు ధరించేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలని న్యాయస్థానం తెలిపింది. ఈ విషయంలో స్పందన చెప్పాలని ముంబయి ఎడ్యుకేషన్ సొసైటీని సుప్రీంకోర్టు కోరింది. ఈమేరకు కళాశాలకు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను నవంబర్‌కి వాయిదా వేసింది. స్టే ఆర్డర్‌ను ఎవరూ దుర్వినియోగం చేయొద్దని బెంచ్ స్పష్టం చేసింది. ఆర్డర్‌లో సవరణలు కోరేందుకు కళాశాల అధికారులకు అనుమతి ఇచ్చింది

## ప్రెస్ క్లబ్ లో యోగిరెడ్డికి జర్నలిస్టుల కన్నీటి నివాళి



**–భారీగా తరలివచ్చిన గ్రేటర్ వరంగల్ జర్నలిస్టులు**

**హనుమకొండ ఆగస్టు 10 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** కూతురుతో సహా ఆత్మహత్యకు పాల్పడిన యువ జర్నలిస్టు, తొలి వెలుగు స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేసిన యోగి రెడ్డికి గ్రేటర్ వరంగల్ పరిధిలోని జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. యోగి రెడ్డి శుక్రవారం సాయంత్రం హనుమకొండ బాల సముద్రంలోని ఏకశిలా పార్కు ఎదురుగా గల తన కార్యాలయంలో కూతురుతో సహా ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా వారి మృతదేహాలకు శనివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం యోగి రెడ్డి, ఆయన కూతురు ఆధ్య (10) మృత దేహాలను హనుమకొండలోని ప్రెస్ క్లబ్ కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంజీఎం నుండి ప్రెస్ క్లబ్ వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి జర్నలిస్టు యోగి రెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్, జర్నలిస్టు సంఘాల నాయకులు యోగి రెడ్డి, ఆద్య మృతదేహాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి అకాల మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారి మృతదేహాలను ప్రత్యేక వాహనం ద్వారా అంత్యక్రియల కోసం జనగామకు తరలించారు.

# పుట్ట రవికి పలువురి పరామర్శ



**హసన్ పర్తి ఆగస్టు 10 (మనవార్త ప్రతి నిధి కోడెపాక శ్రీకాంత్ ):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్ పిఎస్) జాతీయ నాయకుడు పుట్ట రవి ని హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుబ్బయ్యపల్లి లోని ఆయన నివాసంలో పలువురు రాజకీయ నాయకులు శనివారం పరామర్శించారు.పుట్ట రవి కి గతవారం క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో స్టంట్స్ పడ్డాయి. ప్రస్తుతం ఆయన సుబ్బయ్య పల్లిలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ సందర్బంగా పుట్ట రవిని పరామర్శించిన వారిలో హసన్ పర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజినీ కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సంగాల విక్టరీ బాబు, కాంగ్రెస్ నాయకుడు రుద్రో

# ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోండి..




ఎన్టీఆర్ హీరోగా రాబోతున్న లేటెస్ట్ భారీ బడ్జెట్ చిత్రం దేవర. బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ తారక్ సరసన హీరోయిన్ గా నటిస్తోంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోంది "దేవర". ఈ చిత్రం నుంచి ఆల్రెడీ వచ్చిన రెండు పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది దేవర. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. దేవర రెండు భాగాలుగా రాబోతున్నట్టు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు.దేవర మొదటి భాగం సెప్టెంబరు 27న వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నట్టు ఇదే వరకే ప్రకటించారు.కానీ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే దేవర -2పై అనుమానాలు నెలకొన్నాయి. తారక్ ప్రస్తుతం దేవర తో పాటు బాలీవుడ్ డెబ్యూ మూవీ వార్ -2లో నటిస్తున్నాడు. ఈ ఏడాది చివరకి ఆ సినిమా కంప్లిట్ అవుతుంది. మరోవైపు తారక్ %-% ప్రశాంత్ నీల్ ల పాన్ ఇండియా సినిమాను గడిచిన గురువారం ప్రారంభించారు. ఈ సినిమాను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నాడు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఈ రెండు పార్ట్స్ ను పూర్తి చేసేదాకా మారే సినిమా చేయకుండా డేట్స్ కేటాయించారు తారక్. ఈ రెండు భాగాలు షూట్ కంప్లిట్ అవడానికి 2026 వరకు సమయం అవుతుంది. దేవర -2 చేయాలంటే 2026 వరకు వెయిట్ చేయాలి. అంటే దాదాపు రెండవ పార్ట్ దాదాపు లేనట్టే. కాగా అటు దేవర, ప్రశాంత్ నీల్ సినిమాను ఇతరుల భాగస్వామ్యంతో ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ పై నందమూరి కళ్యాణ్ రామ్ నిర్మిస్తున్నారు. మరి దేవర -2ను తీసుకు వస్తారో లేదో అనేది దేవర పార్ట్ -1 రిజల్ట్ పై ఆధారపడి ఉంది.


## మాజీ మంత్రి పుంజాల శివశంకర్

# సేవలు చిరస్మరణీయం




**జమ్మికుంట, ఆగస్టు 10( మన వార్త ప్రతినిధి):** కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ సేవలు చిరస్మరణీయమని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం చౌరస్తాలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్స్ కోసం నిరంతరం పోరాడి సాధించిన మహానేత, బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయులు మున్నూరు కాపు ముద్దుబిడ్డ కేంద్ర మాజీ మంత్రి ,మాజీ గవర్నర్ జస్టిస్ పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య ,సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ లు మాట్లాడారు.న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, కేంద్ర మంత్రిగా పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, సముద్ధరణకు, దేశానికి స్వర్గీయ శివశంకర్ చేసిన సేవలు ఉమ్మడి రాష్ట్రంలో బీసీలకు, జాతీయ స్థాయిలో ఓబీసీలకు విద్యా,ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్స్ సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సమాజంలో అట్టడుగు నుండి వచ్చిన వ్యక్తి శివశంకర్ బీసీల లో 96 కులాలను చేర్చడానికి కృషి చేశారని వారు కొనియాడారు. హైదరాబాదులోని కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థుల వసతి గృహం ఏర్పాటు చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలను మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం,మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు పొనగంటి సంపత్ వి ఏ పి, ఆకుల నారాయణ,ఏ బూసి సంపత్ ,పొనగంటి మల్లయ్య , ఎడ్ల రాజేందర్,ముకుంద సుధాకర్, అప్పాల రవీందర్, పొనగంటి సతీష్,ఏభూషి సంపత్, శేశాల మొగిలి, పొన్నగంటి సందీప్ ,పొనగంటి ప్రభాకర్,కాసర్ల సతీష్, పొనగంటి రవీందర్ , పొనగంటి అనిల్,గిర్నాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితుడు ఆందోళన..



**హుజురాబాద్, ఆగస్టు 10 ( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ లోని వరంగల్ రోడ్ హెచ్ పీ పెట్రోల్ పంపు ఎదురుగా గల పాండ్రాల నాగరాజు సర్వేనెంబర్ 2420 లోగల 21 గుంటల వ్యవసాయ భూమి ఉండగా అందులో మూడు గంటల భూమిని బిఎస్సార్ గార్డెన్ యాజమాన్యం కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. హుజురాబాద్ లో నివాసం ఉంటున్న నాగరాజు తన భూమిని గతంలో కూడా ఇదే విధంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే కోర్టును ఆశ్రయించానని, కోర్టు తీర్పు కూడా తనకే సానుకూలంగా ఉందని నాగరాజు చెప్పుకొచ్చారు. బిఎస్ఆర్ గార్డెన్ యాజమాన్యం ఎలాంటి ఆధారాలు లేకున్నా తమ భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఎస్ఆర్ గార్డెన్ కి వెళ్లేందుకు దారి లేకపోతే దారి కోసం తమ భూమిలోని కొంత భాగాన్ని విక్రయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని చెప్పినప్పటికీ వినడం లేదని అన్నారు. తన భూమిని కబ్జాకు ప్రయత్నించడంతో పాటు పంటపొలాన్ని నాశనం చేసినందున శనివారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో బిఎస్ఆర్ గార్డెన్ వారిపై కూడా ఫిర్యాదు చేశానని అన్నారు. సంబంధిత అధికారులు పూర్తిస్థాయి చొరవ చూపి తనకు న్యాయం జరిగేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సమంతతో ఉన్న ఫోటోను దాచుకున్న నాగ చైతన్య...



నాగ చైతన్య, సమంత ఈ జంట విడిపోయిన తర్వాత అభిమానులు చాలా ఫీల్ అయ్యారు. అప్పటి వరకు లవ్లీ కపుల్ గా పేరు తెచ్చుకొన్న చైతన్య, సమంత సడన్ గా విడిపోతున్నట్టు అనౌన్స్ చేసి షాక్ ఇచ్చారు.కాగా ఇప్పుడు నాగ చైతన్య రెండో పెళ్లికి సిద్ధమయ్యాడు. నటి శోభితా దూళిపాళ్లతో ఈ అక్కినేని హీరో నిశ్చితార్థం జరిగింది. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు వైరల్‌గా మారాయి. కాగా, నాగ చైతన్య పోస్ట్‌పై అభిమానులు, సినీ సెలబ్రెటీలు కామెంట్స్ చేస్తున్నారు చైతన్యకు విషెస్ తెలుపుతూ పోస్ట్ లు షేర్ చేస్తున్నారు. అయితే సమంతతో ఉన్న కొన్ని ఫోటోలు ఇప్పటికీ నాగ చైతన్య ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఉన్నాయి. ఆ ఫోటోలు చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. నాగ చైతన్య సమంత ఫోటోలు ఎందుకు ఉంచుకున్నాడు అంటూ ఆలోచిస్తున్నారు ఫ్యాన్స్.ఏ మాయ చేశావే సెట్‌లోనే నాగ చైతన్య, సమంత ప్రేమలో పడ్డారు. 2017లో అంగరంగ వైభవంగా పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే సరిగ్గా నాలుగేళ్ల తర్వాత విడాకులు తీసుకున్నారు. ఈ ఇద్దరూ విడిపోవడానికి కారణం మాత్రం తెలియదు. విడాకులు తీసుకున్న మూడేళ్లలోపే నాగ చైతన్య మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇది సమంత అభిమానుల ఆగ్రహానికి కారణమైంది.నాగ చైతన్య మరియు శోభిత డేటింగ్ ప్రారంభించి సంవత్సరాలు గడిచాయి. అవి పుకారు కావచ్చునని కొందరు అనుకున్నారు. ఈ ఇద్దరూ కలిసి విదేశాలకు షికారుకు కూడా వెళ్లారు. ఆసమయంలో తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక ఇప్పుడు నిశ్చితార్థం అధికారికంగా జరిగింది. ఇప్పుడు సమంత, నాగ చైతన్య ఫోటో వైరల్ అవుతోంది. నాగ చైతన్య రేస్ ట్రాక్ పై కారు ఆపి సమంతతో పోజులిచ్చాడు. ఈ ఫోటో అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది సెప్టెంబర్ 2018లో పోస్ట్ చేయబడింది. ఈ ఫోటోపై అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటో ఇప్పటికి నాగ చైతన్య ఇన్ స్టాలో ఉంది. ఈ ఫోటో పై సమంత ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కొందరు ఈ ఫోటోను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. నాగ చైతన్యకు కార్స్ అంటే చాలా ఇష్టం. అందుకే ఆ ఫోటో ను ఉంచుకున్నాడు అంటూ చై ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఘనంగా ఈటెల జమున జన్మదిన వేడుకలు




**జమ్మికుంట, ఆగస్టు 10( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ మాజీ శాసన సభ్యుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఎర్ర వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోనీ పిల్లలకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పసుపునూటి శివ,పరశురామ్,ప్రశాంత్,రాజు,అనిల్,కిరణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగశీలి ఫ్రీడమ్ ఫైటర్స్..



**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**జమ్మికుంట, ఆగస్టు 10( మన వార్త ప్రతినిధి):** దేశ స్వాతంత్రం కోసం నిస్వార్ధంగా తమ జీవితాలను త్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఫ్రీడమ్ ఫైటర్స్ అని, స్వాతంత్ర ఉద్యమానికి మూల స్తంభాలుగా నిలిచిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను గౌరవించుకొని, స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన దీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసి, దేశం కోసం వారూ చేసిన సేవ, త్యాగాలను స్మరించుకొని, గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోధులు పడిన బాధలు, కష్టాలు, ఎదురుదెబ్బలు మాటల్లో చెప్పలేమన్నారు. ఆగస్టు 15, 1947 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎందరో త్యాగదనుల కృషి ఫలితమేనన్నారు. బ్రిటిష్ పాలన నుండి భారతదేశాన్ని విడిపించడానికి దేశంలోని స్వాతంత్ర సమరయోధులు ఎంతో శ్రమించి,పోరాడారని , చివరికి తమ ప్రాణాలను కూడా అర్పించారన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర సమరయోధులు దేశ ప్రజల స్వేచ్ఛను కాపాడడానికి ఏలాంటి శిక్షణ లేనప్పటికీ యుద్ధానికి కూడా వెళ్లి దేశ భవిష్యత్తు తరాల కోసం ఆలోచన చేశారని, వారి త్యాగాల పునాదుల మీదనే భారతదేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను భావితరాలు ప్రతి ఒక్కరూ గౌరవించుకుని, స్మరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సంపత్ రావు, మాడ గౌతమ్ రెడ్డి ,జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, కోరే రవీందర్ పల్లపు రవి, దొంతుల రాజకుమార్, ఠాగూర్ రాజేష్, కైలాష్ కోటి గణేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికలు స్వరూప, కొలకాని రాజు, తూడి రవిచంద్ర రెడ్డి, ఎదలపురం అశోక్, గండికోట సమ్మయ్య, మోడెం రాజు, ఠాగూర్ రాకేష్, బల్సుకురి రాజేష్, గిరివేని విజేందర్,మల్లాడి సమ్మిరెడ్డి, బచ్చు శివకుమార్, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నీరుపా రాణి, బూరుగుపల్లి రామ్ ,యంసాని శశిధర్, మర్రి రవీందర్ ,ఊడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్, ముకుందం సుధాకర్, రాపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, కన్నెబోయిన బద్రి, కుంభాల వెంకట్రాజ్యం,నాగపురి విజయ్,యాంసాని సమ్మయ్య, గుర్రం పరశురాం ,మంతిని అశోక్, తాళ్లపల్లి తిరుపతి, సుజన శ్రీ, రాపర్తి అఖిల్, కేశ స్వరూప, రామస్వామి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.